SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 75, number 8 (Oct 30, 1981)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 30–10–'81
దుర్మతినామ సం. కార్తీక శు. తదియ
సంపుటము 75 : సంచిక 8
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
విడివడి వెల రు. 1–50 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

## విషయానుక్రమణిక

ముఖచిత్రం:
"అలుడి భయం-అత్తగారి అభయం"
(చిత్రరచన : 'శంకు')
బహుమతి పొందిన కథలు :
ఇది ప్రశ్న-అది జవాబు ... 20
కోరిక ... 34
నిజమైన పుత్రుడు ... 64
కథలు :
మానవత్వం కథ(పెద్దకథ) ... 28
వెలపేతుఱ్ ... 80
ఈకథకు భాష్యం ఏమిటి? ... 90
సీరియల్ కథలు :
జీవితవనంలో కొత్తగాలి
(ప్రారంభం) ... 10
వర్నింగ్‌హోం ... 40
వ్యాసాలు, శీర్షికలు :
ఉత్తరాలు — 6, లోకం పోకడ — 7,
దీపావళి పండుగ...—8, వారఫలం—26,
సినిమా—52, ఫొటాక్సుని డైరీ—75,
వినోదం — 78, ప్రశ్నావళి — 87,
పంటలు—88. హై. నో. బుక్—96,
ఛి-ఛీ-అన్నీ-97. డాక్టరొ సలహాలు—98

# మనలో మాట

## పాఠకులు, రచయిత(త్రు)లు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు అందరికీ మా దీపావళి శుభాకాంక్షలు!

దీపావళి కథల పోటీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని దానిని జయప్రదం చేసిన రచయిత(త్రు) లందరికి మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

ఈ ఏడాది కూడా దీపావళి కథల పోటీకి వచ్చిన కథల సంఖ్య ఎక్కువగానే ఉన్నా, స్థాయి మాత్రం అంత సంతృప్తికరంగా లేదనే చెపవలసి వస్తున్నది.

సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చి రు. 600 లు బహుమతి పొందిన అయిదు కథల పేర్లని అక్షర క్రమంలో ఈ దిగువ యిస్తున్నాము:

★ ఇది ప్రశ్న — అది జవాబు

★ కోరిక ★ నిజమైన పుత్రుడు

★ పచ్చతోరణం ★ మానవత్వం

ఇందులో మూడు కథలని అదే క్రమంలో ఈ సంచికలో వేస్తున్నాము. మిగతా రెండు కథలని పై వారం సంచికలో ప్రచురిస్తాము.

బహుమతి పొందిన ఈ అయిదు కథల రచయిత(త్రు) లకి ప్రత్యేకంగా మా అభినందనలు అందజేస్తున్నాము.

ఈ అయిదు కథలలో పాఠకుల 'బాలట్' లో ఉత్తమంగా వచ్చిన కథకి మరో రు. 600 లు అదనపు బహుమతిగా లభిస్తుంది.

బాలట్‌లో రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు. 500 లు, రు. 400 లు అదనపు బహుమతులుగా లభిస్తాయి.

ఇక చివరి రెండు కథలకి ఒక్కొక్కదానికీ రు. 250 లు వంతున కన్సొలేషన్ బహుమతిగా అందజేస్తాము.

బాలట్ పత్రం, తదితర వివరాలని పై వారం సంచికలో ప్రచురిస్తాము.

దీపావళి కథల పోటీకి వచ్చిన కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి తీసుకున్నాము. ఆ విషయం ఆయా కథా రచయిత(త్రు) లకి తెలియపరిచాము. వీలు వెంబడి వాటి ప్రచురణ జరుగుతుంది.

పోటీ నిబంధనల ననుసరించి ప్రచురణకి స్వీకరించని కథలని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడం సాధ్యంకాదని, వాటి విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదని మరోసారి మనవి చేస్తున్నాము.